# పెట్రోల్, డీజిల్ ధరలపెంపుకు నిరసన

**వేటపాలెం, 3-6-16 :**

ఇప్పటికే అనేక విడతలుగా పెంచుతూ వస్తూ, ఒక్క జూన్ నెల మొదట్లోనే ఏకంగా 2 సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యులపై నిలువుదోపిడీకి పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, తక్షణమే పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రజాతంత్ర చేనేత కార్మికసంఘం, ఏఐఎఫ్‌టియు(న్యూ)ల ఆధ్వర్యంలో వేటపాలెంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. వేటపాలెం చెన్నబజారు సెంటర్ నుండి కార్మికులు పెద్దపెట్టున నినాదాలు చేస్తూ వేటపాలెం అమరవీరుల స్థూపం వరకు ప్రదర్శన సాగించారు. ఈ సందర్భంగా ప్రజాతంత్ర చేనేత కార్మికసంఘు కన్వీనర్ కా॥ వార్తికోట సుబ్బారావు మాట్లాడుతూ గత 2 నెలలుగా పెట్రోల్, డీజిల్ ధరలను పాలకులు విపరీతంగా పెంచుతున్నారు. ఒక్క నెలలోనే డీజిల్ ధర 6 రూ॥, పెట్రోల్ ధర 8 రూ॥ పెరిగిందని ఇంత పెద్దమొత్తంలో ధరలు పెరిగితే ఆ ప్రభావం నిత్యావసర వస్తువులపై, పేదలపై తీవ్ర ప్రభావంచూపి వాటి ధరలు కూడా విపరీతంగా పెరుగుతాయన్నారు. ప్రజాధనంతో విలాసాలు పొందే పాలకులు అనేక రూపాలలో ప్రత్యేకించి ధరలు పెంచుతూ ప్రజాద్రోహానికి పూనుకుంటున్నారని వారికి తగిన బుద్ధిచెప్పేందుకు పీడిత, తాడిత ప్రజానీకం అందరూ ఒక్కటై సమైక్య శక్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, విశ్వనాథం, జిలాని, విజయభాస్కర్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

oooooo